క్లుప్తంగా

ఘనంగా నల్లపోచమ్మ బోనాలు



బోనాలతో జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, మహిళలు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల కేంద్రంలో నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు శని వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం రాత్రి అమ్మవారికి బోనాలు చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ బోనాల ఊరేగింపులో పాల్గొని బోన మెత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతులకు పరిహారం అందించాలి

మద్దూరు(హుస్నాబాద్): వారం రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానకు వరిపంట, మామి డితోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి అలే టి యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.50వేలు అందించి ఆదుకోవాల న్నారు. లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, చైర్మన్

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన నంద ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి విజయ పాల డెయిరీ ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు ఆదివారం రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శ న్, ఎంపీటీసీ గుజ్జుల సమ్మయ్య, విజయ పాల డెయిరీ చైర్మన్ ఖాజా ఇదాయతుల్లా సిద్దికీ, బీఆర్‌ఎస్ నాయకులు పుట్ట వెంకటరమణా రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చెలిమి చేయూత



నగదు, నిత్యావసరాలు అందజేస్తున్న చెలిమి బృందం

వర్గల్(గజ్వేల్): మండలంలోని తున్కిఖా ల్సాలో ఇటీవల కుటుంబ యజమాని సుందు రాజు(26) అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతని భార్య, పిల్లల పరిస్థితి దుర్భరం గా మారిందని తెలిసి ఆ కుటుంబానికి గజ్వేల్ చెలిమి ఫౌండేషన్ ఆపన్నహస్తం అందించింది. ఆదివారం గ్రామంలో మృతుడి భార్యను పరా మర్శించి రూ.6,500 నగదు, రూ.3,500 విలు వైన నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు తులసీ దాస్, ఆనంద్, శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీధ ర్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు స్నేహభావంతో మెలగాలి

తొగుట(దుబ్బాక): ప్రజలు కులమతాలకు అతీతంగా స్నేహభావంతో మెలగాలని తొగుట ఎస్‌ఐ కర్నాకర్‌రెడ్డి సూచించారు. మం డలంలోని పెద్ద మాసాన్‌పల్లిలో ఆదివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కు వ ఎక్కువ కులమంటూ దూషిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టం దృష్టిలో అం దరూ సమానమేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీ సుమలత, ఉపస ర్పంచ్ రాజిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఆర్‌ఐ అశోక్‌రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనువిప్పుతో ప్రజల్లో చైతన్యం



మైలారంలో కళాజాతా వీక్షిస్తున్న ప్రజలు

వర్గల్(గజ్వేల్): వివిధ సామాజిక దుర్నీతలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి శనివారం రాత్రి వర్గల్ మండలం మైలారంలో «కను విప్పు» పోలీసు కళాజాతా జరిగింది. మూఢన మ్మకాలు, మంత్రాలు, చేతబడి బూటకమని వి వరిస్తూ కళాకారులు ప్రదర్శన ఇచ్చారు. వివిధ దుర్నీతలపై చిత్రం ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా గౌరారం ఏఎస్సై మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. వ్యసనాలకు దూరం గా ఉండి, పిల్లలను చక్కగా చదివించాలన్నారు. బాల్యవివాహాలు చేయొద్దని సూచించారు.

రైతును వదలని వరుణుడు



మిరుదొడ్డిలో దెబ్బతిన్న టమాటా పంట



మర్కూక్ మండలంలో కురిసిన వడగండ్లు



చిన్నకోడూరులో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టు

- వడగండ్లతో ఆరుతడి పంటలకు నష్టం
- నష్టాల బాటలో మిర్చి, టమాటా, మొక్కజొన్న రైతులు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

మిరుదొడ్డి(దుబ్బాక): అకాల వర్షానికి అన్నదాతలు విలవిలలాడారు. రెక్కలు ముక్కలు చేసుకొని పం డించిన పంటలు కళ్ల ముందే నష్టాల పాలు కావడం తో తీరని దు:ఖంలో మునిగిపోతున్నారు. మం డలంలో కురిసిన వడగండ్ల వానతో వరి సాగుతో పాటు, ఆరుతడి పంటలైన టమాటా, మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

నేలకొరిగిన చెట్లు

చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరు మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన ఈదురుగాలుల వర్షానికి పలు గ్రామాల్లో రోడ్డు వెంట ఉన్న చెట్లు నెలకొరిగాయి, విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చెట్లు నెలకొరగడంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులుపడ్డారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని జగదేవ్‌పూర్, తిగుల్, అనంతసాగర్, తిమ్మాపూర్, అలిరాజ్‌పేట తదితర గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం వడగం డ్ల వర్షం కురిసింది. దీంతో వరి, మొక్కజొన్న పంట లకు నష్టం జరిగిందని రైతులు తెలిపారు. తిమ్మాపూర్‌లో వడగండ్లు భారీగా పడ్డాయి. మామి డికాయలు రాలిపోయాయి. రాయవరం గ్రామంలో పెర్క లక్ష్మికి చెందిన ఇంటిపై రేకులు పూర్తిగా లేచి పోయాయి. తిగుల్‌లోని బీసీకాలనీలో విద్యుత్ స్తం భం విరిగి కింద పడింది.

మర్కూక్(గజ్వేల్): మండలంలోని నర్సన్నపేట, గంగాపూర్, యూసుఫ్‌ఖాన్‌పల్లి, మర్కూక్, భావ నందాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం వడగండ్ల వాన కురిసింది. చేతికొచ్చిన పంట నేలపాలవడం తో రైతులు బోరుమంటున్నారు.

కొండపాక(గజ్వేల్): కొండపాక, కుకునూర్‌పల్లి మండలాల్లో వందలాది ఎకరాల్లో వరిపంట దెబ్బతి న్నది. కొండపాక మండలంలోని సిర్సనగండ్ల, దమ్మక్కపల్లి, కొండపాక, తిమ్మారెడ్డిపల్లి, గిరాయిప ల్లి, కుకునూర్‌పల్లి మండలంలోని మాత్‌పల్లి, కోనా యిపల్లి, మంగోల్, కుకునూర్‌పల్లి, బొబ్బాయిపల్లి, లకుడారం, రాయవరం, ముద్దాపూర్ గ్రామాల్లో వరిధాన్యం రాలిపోయాయి. మంగోల్ గ్రామంలో దబ్బెట లచ్చవ్వ ఇంటిపైకప్పు రేకులు, ఈదురు గాలులకు ఎగిరి సుమారు 20 గజాల దూరంలో పడ్డాయి.



కుకునూర్‌పల్లిలో రైతు కాసం నవీన్ పొలంలో రాలిన ధాన్యం

దుబ్బాక: మండలంలో గాలివాన భీభత్సం సృష్టిం చింది. దుబ్బాక నుంచి హబ్షీపూర్ వెళ్లే ప్రధాన రహదారిలో భారీ వృక్షం విరిగి రోడ్డుకు అడ్డుగా పడడంతో కాసేపు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న పోలీసులు, మున్సిపల్ సిబ్బంది వృక్షాన్ని తొలగించారు.



చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



మద్దూరు(హుస్నాబాద్): ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



అంతక్కపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



గజ్వేల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామునిపట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–03 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో సమ్మేళనం నిర్వహించుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత మిత్రులు ఒకచోట కలుసుకోవడంతో ఆప్యాయం గా పలకరించుకుని వారి యోగక్షేమాలు తెలుసుకు న్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని విషయాలు పరస్పరం చర్చించుకుంటూ ఆనందం గా గడిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కుంటూ వారిలో ఆనందం ఉప్పొంగింది. అనం తరం ఆనాటి గురువులను సన్మానించారు. సామూ హిక భోజనం చేశారు.

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1979–80 బ్యాచ్‌కు చెం దిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రం లోని తాజ్‌గార్డెన్‌లో సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను పూర్వ విద్యా ర్థులు గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనం తరం ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమం లో ఎంఈవో నర్సింహారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయు లు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం అంతక్కపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987–88విద్యా సంవత్సరంలో పదో తరగతి చది విన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యా ర్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు.

గజ్వేల్: మండలంలోని కొడకండ్ల జెడ్పీ ఉన్నత పాఠ శాలకు చెందిన 1996–97 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకు న్నారు. ఆ గ్రామంలోని కేఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులంతా తమ పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. గురువులతో అనుబంధాలను పంచుకున్నారు. ఆ తర్వాత నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అప్పటి పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మన్‌కీబాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): పీఎం మోదీ ఆదివారం నిర్వహిం చిన 100వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని మండలం లోని దేవక్కపల్లె, దాచారం గ్రామాల్లో బీజేపీ నాయ కులు వీక్షించారు. దేవక్కపల్లెలో ఆపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, దాచారంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కొలి పాక రాజుల ఆధ్వర్యంలో స్క్రీన్‌లను ఏర్పాటు చేసి ప్రధాని సందేశాన్ని వీక్షించారు. దేశ ప్రజల సమస్య లపై ప్రధాని స్పందించిన తీరును కొనియాడారు. ప్రజల కోసం చేపట్టిన పథకాల సందేశాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్‌వర్మ, దీటి రాజు, బండిపెల్లి సత్యనారాయణ, వేణు, రాజు తది తరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేటలోని నర్సాపూర్ చౌరస్తాలో స్థానిక వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి రాధావే ణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎల్‌ఈడీ స్క్రీన్‌లపై మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రజలు భారీ హాజరయ్యారు. ప్రధాని ప్రసంగాన్ని తెలు గులోకి అనువాదం చేసి ప్రజలకు వినిపించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జ్ గంగిడి మోహన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివకుమార్, జనార్దన్, యాదమల్లు, ఉపేందర్, మెతుకు శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.



ప్రధాని మోదీ ప్రసంగాన్ని వింటున్న నాయకులు

హుస్నాబాద్: పట్టణంలోని ఆరెపల్లెలో ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షిం చారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, కౌన్సిలర్ వేణు యాదవ్, నాయకులు నాగార్జున్, రాంప్రసాద్, వెం కటేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

స్థలం కేటాయింపుపై హర్షం



క్షీరాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులు

గజ్వేల్‌రూరల్: ఆటో డ్రైవర్ల యూనియన్‌కు ప్రభుత్వం స్థలం కేటాయించడంపై ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గజ్వే ల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ జకియొ ద్దీన్, ఆటోయూనియన్ అధ్యక్షుడు కరీం, మాజీ అధ్యక్షుడు యూసుఫ్‌ఖాన్, సభ్యులు సూరజ్, ఫరీద్, రాజుచారి, నీలకంఠం, శ్రీకాంత్, కళ్యాణ్, ఖాజాఖాన్, నర్సింహచారి, పాషా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి ఆరాధన మహో త్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. స్వామివారికి అభిషే కం, విశేష పూజలు, స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.



వ్రతములో భక్తులు

ఘనంగా గోపాలకృష్ణ విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న ఆలయ పండితులు

దుబ్బాక: దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆది వారం గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఆలయ నిర్వాహకులు ఆది బాలకృష్ణ, ఇమ్మడి కిషన్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. వేద పండితులు రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో యాగ శాల ప్రవేశం, గర్త సంస్కారం, యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, కళాన్యాసం, నేత్రోన్మ లం, పూర్ణాహుతి, కళోద్వాసన, అవభ్రదాన నం, మహాదాశీర్వచనం, ఋత్విక్ సన్మానం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దమ్మ కల్యాణం

దుబ్బాక: పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వ ర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణాన్ని ఆది వారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుం చే బైండ్ల పూజారుల ఆధ్వర్యంలో అమ్మవారికి పట్నాలు వేశారు. అనంతరం పెద్దమ్మ పెద్దిరాజు లకు కల్యాణం జరిపించారు. అనంతరం అమ్మవా రికి ఒడిబియ్యం, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. సాయం త్రం గావు కార్యక్రమంతో ఉత్సవాలు ముగిశాయి.



పట్నాలు వేస్తున్న బైండ్ల పూజారులు

ఘనంగా కన్యకాపరమేశ్వరికి పూజలు



చేర్యాల(సిద్దిపేట): పల్లకి సేవలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



దుబ్బాకలో పూజలు చేస్తున్న పురోహితులు



గజ్వేల్‌లో అమ్మవారికి అభిషేకం చేస్తున్న భక్తులు

దుబ్బాక: వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయం తిని పురస్కరించుకొని ఆదివారం దుబ్బాక పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుంచే పురోహి తులు వేలేటి రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో అమ్మవా రికి అభిషేకం, అర్చన, సామూహిక లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణంతో శ్రీ చక్రార్చన, 108 కలశాలతో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పర మేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, చెరుకు పాలతో అభిషేకాలు నిర్వ హించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉం డాలని ఆకాంక్షించారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయం నుంచి వైశ్య భవన్ వరకు పల్లకీసేవ నిర్వ హించారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అమ్మవారి పల్లకీ సేవలో పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

దుబ్బాక: రైతులకు మద్దతు ధర అందించడం కోసమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని దౌల్తాబాద్, రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయి పల్లి, గోవిందాపూర్, ఉప్పర్‌పల్లి, గువ్వలేగి గ్రామా ల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపో వద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా ల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. కార్యక్రమం లో వైస్ ఎంపీపీ అల్లి శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు సురేం దర్‌రెడ్డి, మల్లేశంగౌడ్, చిత్తారిగౌడ్, ఏపీఎం కిషన్, వైస్ ఏఎంసీ చైర్మన్ వేమ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగరాజు తదితరులున్నారు.



దుబ్బాక: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు

భరోసా సభకు తరలిరండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దుబ్బాక: మే 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే తెలం గాణ భరోసా సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక నియో జకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్ పిలుపునిచ్చారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రంలో బహుజనులకు జరుగుతున్న అన్యాయాలపై ఈ సభలో చర్చించనున్నారన్నారు. ముఖ్య అతిథిగా ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుమారీ బెహెన్‌జీ మాయావతి, రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతం హాజరవుతున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో బీఎస్పీ నాయకులు అనాజీ సంజీవ్, ఎడ్ల శంకర్, తదితరులున్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

హుస్నాబాద్: కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఆదివారం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాల న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవే ర్చబోయే హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో రైతు రుణమాఫీ, పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, 108, 104 వాహన సేవలు, జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింద న్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగ రడం ఖాయమని ప్రవీణ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు కేడం లింగమూ ర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల అధ్యక్షులు చందు, వెంకటనర్సయ్య, రవీందర్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో తెలం గాణ కాంట్రాక్ట్ లెక్చరర్స్ మండల జేఏసీ ఆధ్వర్యం లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్ట్ అధ్యాపకులు మాట్లాడుతూ.. అధ్యాపకుల క్రమబద్ధీకరణపై సీఎం కేసీఆర్ సచివాలయం ప్రారంభోత్సవం సం దర్భంగా తొలి సంతకం చేయడం హర్షనీయ మన్నారు. వేలాది మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎంకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాజమౌళి, రాజే శ్వర్‌రెడ్డి, నగేశ్, యాదగిరి, రాజిరెడ్డి, మహేందర్, జాలిగం రమేశ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: కాంట్రాక్ట్ లెక్చరర్లను ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ సీఎం కేసీఆర్ సంత కము చేయడంతో కాంట్రాక్ట్ లెక్చరర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్య క్రమంలో డివిజన్ ఉద్యోగులు ఎల్లయ్య, యాదగిరి, కవిత, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అల్ఫోర్స్‌లో నాణ్యమైన విద్య

హుస్నాబాద్: పట్టణంలో కొత్తగా నెలకొల్పిన అల్ఫోర్స్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి మంచి ఫలితాలు సాధించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేంద ర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఆదివారం అల్ఫోర్స్ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభిం చారు. ప్రారంభోత్సవం సందర్భంగా శాస్త్రోక్తంగా బ్రాహ్మణుల మార్గదర్శకమున సరస్వతీ, మహాల క్ష్మి, నరసింహస్వామి పూజ, పూర్ణాహుతి కార్య క్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో వసతులతో పాటు ల్యాబ్‌లు, లైబ్రరీలను కల్పించామని ప్రత్యేక క్రీడలు, సాంస్కృతిక కళలపై ఆసక్తి పెంపొందించ డానికి ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి తదిత రులు ఉన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు